జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 5 ఫిబ్రవరి 2025 పేజీలు 9



## వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా




7లో..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలి




### క్యాన్సర్ పట్ల గ్రామాలలో అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 04, ప్రజా జ్యోతి: వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయాన్ని అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం రోజు ఎంతమంది వస్తుంటారనే వివరాలను సంబంధిత ఆరోగ్య కేంద్రం వైద్యులను, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

6లో..

### భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు

- రానున్న ఎన్నికల్లో జిల్లాలో బిజెపి జెండా ఎగరడం ఖాయం
- గంట రవికుమార్



వరంగల్ సిటీ, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి నియమింపబడిన సందర్భంగా జిల్లా బిజెపి నాయకులు, అభిమానులతో కలిసి ఓరుగల్లు ఇలవేల్పు శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఓరుగల్లు ప్రజలకి అమ్మవారి ఆశీస్సులతో, అనుగ్రహాలతో సుఖ సంతోషాలు కలగాలని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆకాక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వరంగల్ జిల్లాలో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా, జిల్లా సీనియర్ నాయకులతో, పాత కొత్త నాయకులతో కలిసికట్టుగా పనిచేసి, వాటిని మరింత పటిష్టంగా బలపరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన సీనియర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో ఎలక్షన్ కోడ్ ఉందా..?

- జిల్లాలో ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘిస్తున్న అధికారులు
- గ్రామాలలో దర్శనమిస్తున్న ఫ్లెక్సీలు




2లో..

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): ములుగు జిల్లాలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందా..లేదా అని జిల్లాలోని ప్రజలు అనుకుంటున్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గత రెండు రోజుల క్రితం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. ఎలక్షన్ కోడ్ అమలైన మరుసటి రోజు నుండి గ్రామాలలో ఎలాంటి ఫ్లెక్సీలు గాని వాల్ పోస్టర్లు గాని ఉండకూడదు. ఉంటే మాత్రం ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించినట్లు అవుతుందని సంబంధిత ఎలక్షన్ అధికారులు తెలిపారు. అయినప్పటికీ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే ఓ పార్టీకి సంబంధించిన పెద్ద ఫ్లెక్సీ ఉంది. ఆ ఫ్లెక్సీని అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారు తప్పా అక్కడి నుండి ఫ్లెక్సీని తొలగించలేదు. ఆ అధికారులకు ఆ కనబడడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎలక్షన్ కోడ్ ఉల్లంగించినట్లు అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

# ములుగు జిల్లాలో ఎలక్షన్ కోడ్ ఉందా..?

మొదటి పేజీ తరువాయి

అయినప్పటికీ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే ఓ పార్టీకి సంబంధించిన పెద్ద ఫ్లెక్సీ ఉంది. ఆ ఫ్లెక్సీని అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారు తప్పా అక్కడి నుండి ఫ్లెక్సీని తొలగించలేదు.ఆ అధికారులకు ఆ కనబడడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఎలక్షన్ కోడ్ ఉల్లంగించినట్లు అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు పోయి పట్టించుకోకపోవడం వలన ఫ్లెక్సీలు తొలగించలేదని సమాచారం.ఇప్పటికైనా ములుగు జిల్లాలో ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తూ ఫ్లెక్సీలు ఉంటే మాత్రం ఆ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 4,** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా మధ్యతరతి వారికి అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని తెలిపారు 50 లక్షల మందికి పైగా రైతులకు ఐదు లక్షల రుణమాఫీ పొందే అవకాశం ఈ బడ్జెట్ రూపొందించారన్నారు. అమెరికా చైనా తర్వాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత అవతరించే దిశగా బడ్జెట్ ప్రవేశపెట్టడం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి వారు ధన్యవాదాలు తెలిపారు. పేద మధ్యతరతి ప్రజలకు పక్షపాతి అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. తెలంగాణ సహదేశంలో లక్షలు జీతభత్యాలు తీసుకుని ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం అన్నారు. ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్, ఎలక్ట్రిక్ బైకుల ధరలు భారీగా తగ్గబోతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు పేద మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలను ఆకాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు విపక్షాలు అర్థం లేని ఆరోపణలు చేయడం సరి కాదని వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుద్దాల వెంకన్న మండల మొగిలి ముంద సురేష్ శ్రీనివాస్ అశోక్ చారి బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు అనుప మహేష్ రేఖం శ్రావణ్ చిన్నవేణి సంపత్ వివేక్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నూనె అనిల్ కుమార్.**

**రాయపర్తి, ఫిబ్రవరి 4, ప్రజా జ్యోతి.**

ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని రాయపర్తి మండల బిజెపి అధ్యక్షుడు నూనె అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి అన్నారు. బిజెపి రాయపర్తి మండల అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో రాయపర్తి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు, విప్లవాత్మకం, తెలంగాణ ప్రజలకు వరం ఈ బడ్జెట్. తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం ఉంటుంది అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలి అని అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా



బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం గొప్ప కార్య%శీ% అన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారులు, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు.

## తప్పుల తడకగా కుల గణన సర్వే రిపోర్ట్...!

**– టి.బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య**



**సంగెం,(ప్రజాజ్యోతి):** కుల గణన సర్వే రిపోర్ట్ తప్పుల తడకగా ఉందని బిసి ప్రజా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య విమర్శించారు.మంగళవారం రోజున మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...బిసి లెక్కలను తక్కువ చేసి అగ్ర కులాల జనాభాను ఎక్కువ చేసి చూపించడం బిసిలను అవమానించడమేనని ఆయనన్నారు.2014 లో బిసిలు 51 శాతం ఉంటే 2024 లో 46 శాతం ఉంటారా అని ఆయన ప్రశ్నించారు.కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేసిందని ఇది బిసి వ్యతిరేక ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు.2014 నుంచి 2024 వరకు 21లక్షల మంది బిసిలను తక్కువ చేసి చూపించారన్నారు.ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను కాపాడడం కోసం లేని అగ్రకులాల జనాభా ను చూపించడం పెద్ద కుట్ర అని ధ్వజమెత్తారు.బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు.సమగ్ర కుల సర్వే రిపోర్ట్ ను ప్రజల ముందు బయట పెట్టాలని డిమాండ్ చేశారు.బిసి కుల గణన సర్వే పై ప్రభుత్వం పున సమీక్ష చేయాలని,అలా చేయకుంటే కాంగ్రెస్ కు ఇవే చివరి ఎన్నికలవుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల బిసి సంఘము మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్ ఉన్నారు

# విద్యుత్ అవగాహన సదస్సు

**గార్ల,ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** గార్ల మండలం లో విద్యుత్ శాఖ ఏఈ మహేంద్రబాబు ఆధ్వర్యంలో పోచారం గ్రామంలో నిర్వహించడం జరిగింది.విద్యుత్ అవగాహన సదస్సుకి ముఖ్య అతిధి గా డిఈ విజయ్ విచ్చేసి రైతులు విద్యుత్ వినియోగదారులు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. అందులో భాగంగా రైతులు తమ మోటార్లకు ఎర్తింగ్ చేసుకోవడం.ఆటో స్టార్టర్లను తీసివేయడం వోల్టేజ్ లో హెచ్చుతగ్గుల,వల్ల మోటార్లు మరియు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవలని రైతులకు తెలియజేయడం జరిగింది. ఇంటికి ఎర్తింగ్ చేసుకోవడం వల్ల విద్యుత్ పరికరాలకు విద్యుత్ ప్రవహించిన దాని నుండి మనం మన కుటుంబాన్ని కాపాడుకోవచ్చు అని అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వం విద్యుత్ వినియోగ దారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నందు వల్ల ప్రతి ఒక్కరు మీటర్ పెట్టుకొని విద్యుత్ ఉపయోగించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ మధు,లైన్ ఇన్స్పెక్టర్ నర్సయ్య లైన్మెన్లు సమద్,సతీష్,సుధాకర్ సిబ్బంది మరియు రైతులు విద్యుత్ వినియోగదారులు పాల్గొనడం జరిగింది.



## నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు నిశీదర్ రెడ్డి ని సన్మానించిన బిజెపి నాయకులు

**టేకుమట్ల ఫిబ్రవరి 4 ప్రజాజ్యోతి న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ఏడునుతుల నిశీధర్ రెడ్డిని హనుమకొండలోని ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానంచేసి పుష్పగుచ్ఛం అందజేసిశుభాకాంక్షలు తెలియజేసిన భూపాలపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి దుగ్యాల రామచంద్రరావు,మండల సోషల్ మీడియా నాయకుడు దేశెట్టి సునీల్.అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన నిశీధర్ రెడ్డి మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచినాకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి,సత్యపాల్ రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.భూపాలపల్లి జిల్లాలో బిజెపిపార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసి రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత నాది అని అదేవిధంగా 2028 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గం లో కాషాయపు జెండా ఎగిరే విధంగా పనిచేస్తానని జిల్లా మండల బిజెపి నాయకులకు అందరికీ అందుబాటులో ఉంటూనిరంతరం వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని పార్టీ కార్యకర్తలు మొక్కవోని దీక్షతో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన తెలిపారు.



# కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడేందుకే కేంద్ర బడ్జెట్

**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న**
**– కొండ ఉప్పలయ్య మండల అధ్యక్షులు**
**– సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రం దహనం**




**మరిపెడ,ఫిబ్రవరి04(ప్రజాజ్యోతి)** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణ పూసే లేదుబడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిదుండివీరన్నఅన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాన్ని దహనం చేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న మాట్లాడుతూ వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామంటూ ముష్టి వేసినట్టు ఊరట కల్పించారని తెలిపారు.దేశ ప్రజల బడ్జెట్ అంటూ ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు,ఆరుగురు ఎంపీలున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేక పోయారని తెలిపారు.రాష్ట్ర విభజన హామీలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీలు, రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,ఐఐఎం,హైస్పీడ్ రైల్వే ట్రాక్‌లకు నిధుల ఊసే లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయించారని తెలిపారు.ఎరువుల సబ్సిడీ నిధుల్లో కోత రూ.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రూ.12,76,338 కోట్లు, అంటే 25.2 శాతం వడ్డీల చెల్లింపునకే కేటా యించారని సాదుల శ్రీనివాస్ వివరించారు.వ్యవసాయ రంగానికి గతం కన్నా రూ.10 వేల కోట్లు తగ్గించారని తెలిపారు.ఎరువుల సబ్సిడీకి రూ.11 వేల కోట్లు కోత విధించారని పేర్కొన్నారు.ప్రధాని మోదీ దేశంలో రూ.25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చామని చెప్పునే 2029 వరకు 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారని గుర్తు చేశారు.ఉపాధి హామీ చట్టానికి 2023-24లో రూ.89,154 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు.దళిత, గిరిజనులకు బడ్జెట్, సబ్‌ప్లాన్ కింద చేసిన కేటాయింపులు ఆ వర్గాల అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడడం లేదని పేర్కొన్నారు.ఈ వర్గాలకు కేటాయించిన నిధులను నోడల్ ఆఫీసర్ ద్వారా ఆవాసాలు,రహదారులు, తాగునీరు,విద్య,వైద్య సౌకర్యాలు కల్పిస్తే ఆ వర్గాల్లో కొంతమేరకైనా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. దళితులకు 16 శాతం కేటాయించాల్సి ఉండగా,ఐదు శాతం నిధులు మాత్రమే కేటాయించారని విమర్శించారు. గిరిజనులకు ఏడు శాతం నిధులు కేటాయింపు నకు బదులు రెండు శాతం కేటాయించారని తెలిపారు.విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా కేటాయింపులు మూడు శాతంలోపే కేటా యింపులు న్నాయని పేర్కొన్నారు. పారి శ్రామిక రంగం ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు పన్ను రాయి తీలు, బ్యాంకుల అప్పుల ఎగవేతకు అవకాశం కల్పిస్తూ తయారు చేసిన ఈ బడ్జెట్‌ను పారి శ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దాలని కోరారు. వలసలను, ఆత్మహత్య లను నిరోధించే విధంగా బడ్జెట్‌ను రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు నందిపాటి వెంకన్న,పసుపులేటి పుష్పాక ముత్తయ్య,యాదగిరి,బండ వీరస్వామి, సురబోయిన బిక్షం,కామిండ్ల వెంకన్న, సుంకర వెంకన్న,శ్రీను,కొమ్ము శ్రీరాములు,గంట భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆంగ్లం ఐ-పాస్ ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

**– జిల్లా ఎల్టా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్**




**మరిపెడ,ఫిబ్రవరి04(ప్రజాజ్యోతి):** జిల్లా 10వ తరగతి విద్యార్థులు ఆంగ్లంలో ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ వారిచే రూపొందించబడిన ఐపాస్ 2025 స్టడీ మెటీరియల్ ను మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు చేతుల మీదుగా 50 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి స్టడీ మెటీరియల్ దాత కిరణ్ ప్రసాద్ జుత్తి,అతనిని ప్రోత్సహించిన వరంగల్ ఎల్టా అధ్యక్షులు వంగర లక్ష్మణ్, మహబూబాబాద్ జిల్లా ఎల్టా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్ ను అభినందించారు.అలాగే ఈ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించి ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ స్టడీ మెటీరియల్ పంపిణీలో ఆంగ్ల ఉపాధ్యాయులు దేవుల,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో క్యాన్సర్‌ను జయించవచ్చు

**– డా. ఏ భుజంగ రెడ్డి మరియు కోడిమాల శ్రీనివాసరావు**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి):** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజంగ రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ మన దేశంలో వేగంగా వ్యాపిస్తోంది. ఇది తీవ్రమైన స్థాయికి చేరుకునేలోపే ప్రజల్లో అవగాహన పెంచాలి. గణాంకాల ప్రకారం, ప్రతి రోజు 1,600 మంది క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సంవత్సరంలో 15 లక్షల కొత్త కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. కావున, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు. కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, క్యాన్సర్ అనేది భయంకరమైన వ్యాధి అయినా, దాన్ని ప్రారంభ దశలో గుర్తిస్తే, అవగాహన, ధైర్యం, నమ్మకం, మరియు అందుబాటులో ఉన్న మెడిసిన్లు, చికిత్సలతో జయించవచ్చు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, శరీరంలో అసాధారణమైన కణవృద్ధి కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి. దీనివల్ల క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కల్పించి, ఈ మహమ్మారిని తరిమికొట్టాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీకాంత్, వాలంటీర్లు దేవిశ్రీ ప్రసాద్, హరిణి, హాసిని, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.




## మూడు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని సూచన



**మంగపేట, ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి ):**రానున్న గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు సర్పంచ్, వార్డ్, ఎంపీటీసీ/ జడ్పీటీసీ 2025 ఎలక్షన్ లో భాగంగా మంగపేట మండలంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో మంగళవారం ఎంపిడిఓ భద్రు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో నూతనంగా కొత్తచీపురు దుబ్బ,శనిగకుంట, తొండ్యాల లక్ష్మీ పురం లో మూడు కొత్త పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేయాలని మండలంలోని వివిధ పార్టీ నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి కాలమానిని ఆవిష్కరణ




**వెంకటాపురం,ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సీ.ఐ చాంబర్ లో మంగళవారం 2025 ప్రజాజ్యోతి దినపత్రిక క్యాలెండర్,డైరీలను సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ప్రజాజ్యోతి దినపత్రిక 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య పత్రికలు వారధిగా పని చేస్తాయని అన్నారు.నేటి సమాజంలో ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని తెలిపారు.వార్తల సేకరణలో ముందుంటూ నిత్యం ప్రజలకు అన్ని విషయాలను వేగంగా చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ,సమాజ శ్రేయస్సు కోరి వివిధ విభిన్న కథనాలను ప్రచురిస్తూ ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహను కలిగించేలా కృషి చేస్తూ ప్రజల ఆదరణను పెంపొందించుకుంటున్న ప్రజాజ్యోతి దినపత్రికను కొనియాడారు. ప్రజాజ్యోతి క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,బాలసాని వేణు,మాజీ ఎంపీటీసీ కొండపర్తి సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని ఆత్మహత్యాయత్నం

**వెంకటాపురం,ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మండల వ్యాప్తంగా కలకలం రేపింది. వెంకటాపురం,వాజేడు మండలాలలో సిడిపిఓగా పనిచేస్తున్న ధనలక్ష్మి మంగళవారం తన నివాస గృహంలో చేతి మణికట్టుపై కత్తితో అనేక గాయాలు చేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.ఉదయం గమనించిన కారు డ్రైవర్ వెంటనే హుటా హుటీన వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఆ సమయంలో డ్యూటీలో ఉన్న వైద్యులు డాక్టర్ సూర్యతేజ వెంటనే పరిశీలించారు.గాయమైన ప్రాంతంలో రక్తస్రావం ఉన్నట్లు గుర్తించి గాయాన్ని సమగ్రంగా పరిశీలించారు.నరాలకు,కండరాలకు ఎటువంటి హాని జరగలేదని నిర్ధారించి ఆమెకు ఎటువంటి ప్రాణాపాయం లేదని తెలిపారు.ధనలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మా శాఖకు సంబంధించిన కొంతమంది ఉద్యోగులు తనపై ఉన్నతాధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేసి సస్పెండ్ చేయించారని సిడిపిఓ ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతం అంటే నాకు చాలా ఇష్టమని అందుకే అంకితభావంతో పని చేస్తున్నానని తెలిపారు.సస్పెండ్ అయిన విషయం తెలిసి మానసికంగా మనోవేదనకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితురాలు తెలిపారు.సిడిపిఓ ఆత్మహత్యాయత్నం తెలుసుకున్న పలువురు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు వైద్యశాలకు వచ్చి ఆమెను పరామర్శించారు. ఆత్మహత్య సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# లక్ష డప్పులు వేల గొంతుల సంఘీభావ ప్రచార యాత్ర

**పరకాల, ఫిబ్రవరి 04, ప్రజా జ్యోతి.**



పరకాల మండలం కామారెడ్డి పల్లె, పోచారం, వేల్లంపల్లి గ్రామాలలో లక్ష డప్పులు వేల గొంతుల సంఘీభావ ప్రచార యాత్ర గోడ పత్రికలు కరపత్రాలు కొయ్యడ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు ఆధ్వర్యంలో విడుదల చేసి సభ నిర్వహించడం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం పరకాల మండల పరిధిలోని గ్రామ గ్రామాన మాదిగ పల్లెలో ప్రచారం నిర్వహిస్తూ మాదిగ జాతి ఆత్మగౌరవం నిలబెట్టేందుకు ప్రతి మాదిగ ఇంటి నుంచి కదలిరావాలని మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ విష్ణు, మాదిగ కామరెడ్డి పల్లె ,పోచారం గ్రామాల అధ్యక్షులు కొయ్యడ చిరంజీవి, ఇనుముల కృష్ణ మాదిగలు, వేల్లంపల్లి గ్రామాల ఎంఆర్పిఎస్ ఎంఎస్పి మాదిగ ఉద్యోగులు డప్పు కళాకారులు మాదిగ కుల పెద్దలు పాల్గొన్నారు.

## అగ్ర వర్ణ పేదల రిజర్వేషన్ ఎతివేసే కుట్ర



**పరకాల, ఫిబ్రవరి 04, ప్రజా జ్యోతి :**అగ్ర వర్ణ పేదల రిజర్వేషన్ ను రద్దు చేయాలని అనడం రాజ్యాంగంను అవమాన పరచడం మాత్రమే అని ఓ. సి సంఘాల నాయకులు కొలుగూరీ రాజేశ్వర్ రావు , మాడుగుల పాపిరెడ్డి, కొక్కిరాల సంపత్ రావు, ఎక్కటి రమేష్ అన్నారు. ఓ.సి సంఘాల మీద శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న వ్యక్తి గత దూషణలు విచారకరం అని ఓసి సంఘాల నాయకులు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలోనీ పరకాల పట్టణం లోని అమర ధామం లో జరిగిన ఓసీ సంఘాల అత్యవసర సమావేశంలో వారు మాట్లాడుతూ హన్మకొండ లో జరిగిన బి.సి కుల సంఘాల సమావేశం లో తీన్మార్ మల్లన్న ఓ.సి ప్రజలను పరుష పదజాలతో దూషించడం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని ఓ.సి సంఘాల నాయకులు ముక్త కంఠంలో ఖండించారు. చట్ట సభలకి అన్ని వర్గాల ఓట్లతో గెలిచి అహంకారంతో నోటికి వచ్చినట్లు మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. ఓ.సి లోని నిరుపేదలకు లబ్ధి చేకూర్చేలా ప్రధాని నరేంద్ర మోడీ 2019 లో అగ్ర వర్ణ పేదల కు పది శాతం రిజర్వేషన్ కల్పించారని ఎంతో మందికి దీని వల్ల లాభం జరిగిందని, సాక్షాత్తు సుప్రీంకోర్టు కూడా అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ కల్పించాలని చెప్పడం జరిగిందని వీనిని తట్టుకోలేని కొంత మంది తరచుగా ప్రతీ సభలో రెడ్లను,వెలమ మిగతా సామాజిక వర్గాలను టార్గెట్ చేస్తూ స్వంత బాషలో మాట్లాడడం వల్ల ఓ.సి ల ఆత్మ గౌరవం దెబ్బతినేల వ్యవహరిస్తూ మానసిక క్షోభకు గురి చేస్తూ వున్నారు అని అన్నారు. తీన్మార్ మల్లన్న డౌన్ డౌన్ అని వెంటనే వారు శాసన మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లన్న ఓ సి సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పెండ్యాల విక్రమ్ రెడ్డి, కేసిరెడ్డి మహేందర్ రెడ్డి, బూచి ప్రభాకర్ రెడ్డి, మాడుగుల మహేందర్ రెడ్డి, ఎక్కటి రమేష్, బళ్ళు రమేశ్, గందె వెంకన్న, తోట రవీందెర్, మయూరి రవీందెర్ రెడ్డి, మంజీరా రవీందెర్ రెడ్డి, అరె భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణపై అవగాహనా కార్యక్రమం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :**




స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం అంతర్జాతీయ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రపంచాన్ని పీడిస్తున్న మహమ్మారి క్యాన్సర్ అని, క్యాన్సర్ భారతదేశంలో అత్యంత చాప కింద నీరు లాగా విస్తరిస్తూ, లక్షలాదిమంది ప్రతి సంవత్సరం క్యాన్సర్ వ్యాధి బాధితులుగా నమోదు అవుతున్నట్లు తెలిపారు. ఇది భవిష్యత్తు తరాలకు ప్రమాదకరమని దానికి భారతీయుల యొక్క ఆహారాలవాట్లు భారతీయుల యొక్క తినే ఆహార పదార్థాలు కల్తీ కావడం వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం, నీటి కాలుష్యం, ప్లాస్టిక్ అధికంగా వాడడం అనేక రకాలైన పరిశ్రమల ద్వారా వెలువడే విషవాయువుల ప్రభావం, వ్యవసాయంలో అధిక రసాయనం విష వాయువుల కెమికల్స్ వాడడం మానవున్నీ క్యాన్సర్ బారిన పడే విధంగా చేస్తుందని క్యాన్సర్ మొదటి దశలో గుర్తించకపోతే ప్రాణాలతో బ్రతకడం చాలా కష్టమని క్యాన్సర్ నివారణ మన కుటుంబంలోని మరియు మన ఇంట్లో కిచెన్ లో వాడే దేశవాళీ వెజిటేరియన్ ఆహారం వంటకాల ద్వారా ఎదుర్కోవచ్చని దేశ వాలి ఉత్పత్తుల ధాన్యాలను వాడితే నివారించవచ్చని క్యాన్సర్ శరీరంలో ఉత్పత్తి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజల అవగాహన కల్పించాలని భవిష్యత్తులో జరిగే ప్రమాదాన్ని ముందే హెచ్చరించి అవగాహన కల్పించాలని మరియు క్యాన్సర్ శరీరంలో ఏ అవయవం మీదనైనా ప్రభావం చూపుతోందని నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని క్యాన్సర్ అవగాహన ర్యాలీ మరియు ప్రతిజ్ఞ చేయించి క్యాన్సర్ పై ప్రజల్లో చైతన్య పరచాలని ప్రిన్సిపల్ కడేట్స్ కు తెలిపారు .ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, క్యూటీఎం సృజన, సాయి గణేష్ ,శివప్రసాద్ ,భాగ్యలక్ష్మి, శివాని, సాహిత్య, రజిత, సిరివెన్నెల, స్నేహం మొదలగు వారు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** గత 30 సంవత్సరాలుగా నర్సంపేట భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ గత 12 సంవత్సరాలుగా నర్సంపేట నియోజవర్గ కన్వీనర్ గా పార్టీకి అత్యున్నత సేవలు అందించి ఆ రోజు నుంచి ఈ రోజు వరకు కాషాయమే తన ఊపిరిగా పార్టీకి సేవలు అందిస్తున్నటువంటి వడ్డేపల్లి నర్సింహారాములు పార్టీ వారి సేవలను గుర్తించిరాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్ నియమితులైనందుకు వారికీ నర్సంపేట నియోజకవర్గ బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట మండల తనుగుల అంబేద్కర్,చెన్నారావు పేట మండల అధ్యక్షులు దామరుప్పుల శేఖర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, దుగ్గొండి మండల అధ్యక్షులు నెదురు రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ కుమార నియోజకవర్గ కార్యకర్తల తెలియజేశారు.

## రైతులకు ఉచితంగా పవర్ స్ప్రేయర్లు పంపిణి




**దామెర, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా పవర్ స్ప్రేయర్లు పంపిణి చేశారు. మంగళవారం దామెర మండలం ఓగులాపూర్ లోని కేర్ ఫార్మసీ కళాశాలలో పలు గ్రామాలకు చెందిన రైతులకు పవర్ స్ప్రేయర్లు పంపిణి చేశారు. కోగిల్వాయి గ్రామానికి చెందిన 10 మంది రైతులకు, పసరగొండ గ్రామానికి చెందిన 10 మంది రైతులకు కలిపి రెండు పవర్ స్ప్రేయర్లు అందించారు. ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ డి సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు ఆర్గానిక్ పంటల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు చేయాలని కోరారు. అదామ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో అందిన తొమ్మిది పవర్ స్ప్రేయర్లలో ఏడింటిని గత నెల గీసుగొండ మండలంలోని పలు గ్రామాల ప్రజలకు అందచేసినట్టు పేర్కొన్నారు. బివిపి కార్యదర్శి కె సత్యనారాయణ మాట్లాడుతూ.. భారత్ వికాస్ పరిషత్ సమాజంలోని వివిధ వర్గాల వారికి సహాయ సహకారాలు అందిస్తూ సమాజ సేవలో ముందు ఉంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని పేద రైతులకు ఆసరాగా ఉండేందుకు పవర్ స్ప్రేయర్ల ను అందిస్తున్నట్టు వెల్లడించారు. పది మంది గ్రామస్తులను ఒక టీమ్ గా తెయారు చేసి పవర్ స్ప్రేయర్లు వితరణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్వయం సహకార పద్ధతిలో వీటిని రైతులు తమ వ్యవసాయ పనులకు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బివిపి బాధ్యులు సీహెచ్ జయపాల్ రెడ్డి, యం దామోదర్ లు ప్రసంగించారు. యూత్ సేవ కో ఆర్డినేటర్ మల్లిఖార్జున్, రైతులు మానుపాటి రాజు, పున్నం వెంకటేశ్వర్లు, టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సమాచారంతో
# డిపిఆర్ రూపొందించండి

**– బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**– కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):** సమగ్ర సమాచారంతో యుజీడి (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) రూపకల్పనపై డిపిఆర్ రూపొందించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో కన్సల్టెంట్ ప్రతినిధులు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో కమిషనర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పరిధిలోకి వచ్చే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. 66 డివిజన్ లలో గల ఎస్ టి పి లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి వాటి సమాచారం పొందుపరచి త్వరిత గతిన డిపిఆర్ తయారు చేసి అందజేయాలని కన్సల్టెంట్ ప్రతినిధులకు కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఈఈ లు రవికుమార్, శ్రీనివాస్, సంతోష్ బాబు, మహేందర్, కన్సల్టెంట్ ప్రతినిధి మనోజ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



# మార్చి నాటికి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి చేయాలి





**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 04, ప్రజా జ్యోతి.** ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు మార్చి కల్లా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జంక్షన్ సుందరీకరణ పనులను కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలను వేరే చోటకు త్వరగా మార్చాలని, మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సుందరీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ త్వరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెంకటరమణ, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ అధికారులు, కుడా అధికారులు పాల్గొన్నారు.

**సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్..** అనంతరం సూరారం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి భాగ్యలక్ష్మి, సరస్వతి మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ ఈ స్థలం యొక్క స్వభావాన్ని, గ్రూపుల ఆర్థిక పరిస్థితిని గ్రూప్ లీడర్లను మరియు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీను, రెడ్ కో డీఎం మహేశ్వర్ రెడ్డి ,ఆర్డీవో రాథోడ్ రమేష్ , సెర్ప్ డిపిఎం ప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలి





మొదటి పేజీ తరువాయి

ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీలో మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల గ్రామాలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తించి టెస్టులు చేయించుకున్నట్లయితే సమస్యను పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. చాలా కేసులలో క్యాన్సర్ అనేది ఆఖరు దశలోనే తెలుస్తుందని, అప్పుడు ఎవరు ఏమి చేయలేని పరిస్థితి నెలకొని ఉంటుందన్నారు. కాబట్టి క్యాన్సర్ గురించి ప్రజలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్, ఇతర అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హలో మాదిగ.. చలో హైదరాబాద్

**ఫిబ్రవరి 7న జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపు**

**'లక్ష డప్పులు.. వేల గొంతులు' కరపత్రం విడుదల**

**దామెర, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే 'లక్ష డప్పులు, వేల గొంతులు' కార్యక్రమానికి మాదిగలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని దామెర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గోవిందు రవి కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం దామెర మండలం ఊరుగొండ గ్రామంలో గ్రామ అధ్యక్షుడు నల్ల మహేష్, ప్రధాన కార్యదర్శి నల్ల రాజు ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేసిన అనంతరం గ్రామంలోని వీధుల్లో డప్పు చప్పుళ్లతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గోవిందు రవి కుమార్ మాట్లాడుతూ.. మాలలు మాదిగలను అన్ని రంగాలో సామాజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, రాజకీయలలో అణిచివేస్తూ, మాదిగ కులాలకు రావాల్సిన వాటా రాకుండా అడ్డు పడుతూ, సుప్రీమ్ కోర్ట్ తీర్పు ను లెక్క చేయకుండ, కమిషన్ లను, రాష్ట్రపతి తీర్పు ను లెక్క చేయకుండ అడ్డుపడుతున్నందున అందరమూ సంఘటితంగా ఒక్కటై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పద్మ శ్రీ అవార్డు గ్రహీత గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో లక్ష డప్పులు..వేల గొంతులు కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7 వ తేదీన భారీ గా మాదిగ సోదరులు తరలి వచ్చి విజయ వంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్ను రాం చందర్, మాజీ ఉప సర్పంచ్ జన్ను విద్యా సాగర్, జన్ను సాంబయ్య, పోలెపాక రాజు, పోలెపాక ప్రవీణ్, పోలెపాక అర్జున్, నల్ల సుధాకర్, జన్ను సుమన్, జన్ను విజయ్, నల్ల చిరంజీవి, నల్ల ప్రణయ్, అక్కెల్ల శ్రీకాంత్, పోలెపాక రాజేందర్, జన్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# బాల కార్మికుల నిర్మూలన ప్రతి ఒక్కరి భాధ్యత

**- బాలల సంక్షేమ సమితి జిల్లా చైర్మన్ వసుధ**




**వాజేడు, ఫిబ్రవరి 04, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని రైతు వేదిక నందు జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో రైతులకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగము సోషల్ వర్కర్ కే.సుమన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బాలల సంక్షేమ సమితి చైర్మన్ వసుధ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ ఓ అనాగరిక చర్య అని, మైనర్ పిల్లలను పనిలో పెట్టుకునే వారిని ఉపేక్షించేది లేదని, బాల్యం అనేది ఎంతో అమూల్యమైన దశ అని, మనిషి భవిష్యత్తుని నిర్ణయించేది బాల్యమేనని, బాల్యం ఎంత చక్కగా సాగితే మనిషి భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుందని, ఈ రోజుల్లో కూడా ఇంకా మైనర్ పిల్లలను పనిలో పెట్టుకోవడం బాధాకరమని, 14 సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా బడిలోనే ఉండాలని, మిర్చి తోటలలో ఎవరైనా బాల కార్మికులు ఉన్నట్లయితే వారిని గుర్తించి వారంతా తిరిగి చదువుకునేలా చూడాలని, బాల కార్మికులను గుర్తించడం, వారిని సంరక్షించడం ఎంత ముఖ్యమో ఆ సమస్య తీవ్రతను తగ్గించడం కూడా అంతే ముఖ్యమని, ముఖ్యంగా ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి వచ్చే వారిలో 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో లేకుండా చూసుకోవాలని, ఒకవేళ వచ్చిన వారిలో 18 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నట్లయితే పనిలో ఉండకుండా ఒకే చోట ఉండి చదువుకునేలా చూస్తే బాగుంటుందని, అలాగే 6 సంవత్సరాల లోపు పిల్లలను స్థానిక అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. అనంతరం ఏఎల్ఓ వినోద మాట్లాడుతూ మిర్చి తోటలలో పిల్లలను పనిలో పెట్టుకోవడం తీవ్రమైన చర్య అని, అలాగే మేజర్ అయిన కూలీలకు శ్రమకు తగిన వేతనం ఇవ్వక పోవడం కూడా నేరమే అని అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే.ఓంకార్ మాట్లాడుతూ గతం నుండి ఇప్పటి వరకు పోల్చిచూస్తే బాల కార్మికుల శాతం ఈప్రాంత%శీ%లో చాలా వరకు తగ్గిందని, ఈవిషయంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, రైతుల భాగస్వామ్యంతో ఈతగ్గుదలకు ప్రధాన కారణమని అన్నారు. బాల కార్మిక నిషేధం, క్రమ బద్దీకరణ చట్టం 2016, ఇతర బాలల హక్కుల పై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రైతులు మాట్లాడుతూ మిరప తోటల్లోకి ఛత్తీస్ ఘడ్ నుండి వచ్చే కార్మికుల సంక్షేమం కోసం అన్ని విధాల చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా మైనర్ పిల్లలు ఉన్నట్లయితే వారిని పనిలో కాకుండా ఒక గుడారం దగ్గర ఉంచి ప్రత్యేకంగా ఒక వ్యక్తిని కేటాయించి వారిని చూసుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లో వారిని పనిలో పెట్టమని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికృష్ణ, డిసిపియు మండల ఇంచార్జ్ కే.సుమన్, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ నరేష్, సూపర్వైజర్ లు సుదర్శన్, గీత, కేస్ వర్కర్ చంటి, మండలంలోని వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట డివిజన్ ఆఫీస్ లో ఓస్ గా పనిచేస్తున్న రేణుక శాంతినగర్ లో గల ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధమైనది విషయం తెలిసిన వెంటనే నర్సంపేట డి ఈ, తిరుపతి మరియు డివిజన్ ఆఫీస్ సిబ్బంది హుటాహుటిన వెళ్లి బాధితురాలకి ధైర్యం చెప్పి ఓదార్చి 10 వేల రూపాయలు తక్షణ సాయం క్రింద అందచేసి అండగా ఉంటామని చెప్పటం జరిగినది.



# ఘనంగా ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం

**హసన్ పర్తి,ఫిబ్రవరి–04(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఉపాధి హామీ సిబ్బంది చేసిన సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 20వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ నందు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా గ్రామీణాభివృధి సంస్థ డిఆర్ డిఓ మేన శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఉపాధి హామీ సిబ్బంది చేసిన కృషికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ రాబోవు మూడు నెలల కాలంలో ఖచ్చితంగా రెండు లక్షల 50వేల పని దినాలు ఉపాధి హామీ కూలీలకు కల్పించాలని సిబ్బందిని కలెక్టర్ కోరారు. అదేవిధంగా వ్యక్తిగతంగా, కమ్యూనిటీ పరంగా ఉపయోగ పనులు పడే పనులు చేయించాలని అధికారులకు కలెక్టర్ చూచించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ సిబ్బంది తమకు రావలసిన మూడు నెలల వేతనాలతో



పాటు,ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పే స్కేలు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ఏఓ శ్రీనివాస్ రెడ్డి,హన్మకొండ జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, ఏపీవోలు, ఈసీలు, టిఎలు,సీఓలు,ఎఫ్ ఏ లు తదితరులు పాల్గొన్నారు. విశిష్ట సేవలందించిన హసన్ పర్తి ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డిని కలెక్టర్ శాలువా తో సత్కరించి సర్టిఫికెట్ ప్రదానం చేశారు.

# వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా



**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, ఫిబ్రవరి4(ప్రజా జ్యోతి):** రాబోయే వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళికలు రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్పీడీసీఎల్, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరాకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ అత్యవసర ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా మహాత్మా గాంధీ ఆసుపత్రిలోని జనరేటర్ లను ఎప్పటికప్పుడు ఆటోమోడ్ లో ఉంచుతూ సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ సికేఎం ప్రసూతి ఆసుపత్రి, ప్రాంతీయ కంటి ఆసుపత్రుల జనరేటర్లను మ్యానువల్ నుండి ఆటో మోడ్ లో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికితోడుగా ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో, జనరేటర్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ ఎస్సీ మధుసూదన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, పర్యవేక్షకులు కిషోర్, పద్మావతి, ఆర్ ఎం ఓలు మురళి, వంశీ ప్రియ, సత్యజిత్ రే, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై నిరసన

**హసన్ పర్తి,ఫిబ్రవరి–04(ప్రజాజ్యోతి):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ,కార్మిక రంగాలకు అట్టడుగు వర్గ దళిత జాతులకు,విద్యార్థి లోకానికి తీవ్ర నష్టం కల్గించే విదంగా ఉందని హసన్ పర్తి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండలం భీమారం బస్ స్టాండ్ సెంటర్ లో సీపీఐ(ఎం ) పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్బంగా రాములు మాట్లాడుతూ భారత దేశంలోని 67శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని,రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.గతంలో దేశ రైతాంగం మొత్తం ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలు చేసినా,మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పూర్తిగా మొండి చేయి చూపించి, వ్యవసాయ సబ్సిడీలను పూర్తిగా ఎత్తివేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతకు సంబంధించిన అతి తక్కువ బడ్జెట్ కేటాయించాలని ఎరువుల సబ్సిడీలు కూడా బడ్జెట్లో తగ్గించారని సంవత్సరానికి 12 లక్షల రూపాయలు ఇస్తామని టాక్స్ ఎత్తివేయడం వల్ల సామాన్య ప్రజా వర్గాలకురిగేది ఏమీ లేదని కేవలం



ఉన్నత వర్గాలకే ఈ బడ్జెట్ కేటాయించిందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రానికి నిధులకు ఏ చాహితి కేటాయించకుండా రాష్ట్ర కార్మిక రైతులకు తీరని అన్యాయం చేశారని అదేవిధంగా విద్య ఉద్యోగ ఉపాధి రంగాలకు దళితులకు అభ్యున్నత కొరకు ఈ బడ్జెట్ లో అతి తక్కువ కేటాయించడం ఆ వర్గాలకు అన్యాయం చేసినట్టేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు మంద సుచందర్,వేలు సుమన్, వేలు రజిత,జూకంటి పద్మ,రజిత,సుకన్య,యశోద,మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కడారి ప్రభాస్

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 04ప్రజాజ్యోతి....**ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడిగా ముత్తారం గ్రామానికి చెందిన కడారి ప్రభాస్ నియమితులయ్యారు. మండలంలోని ముల్కనూరులో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి నియామక పత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈనెల 7న హైదరాబాద్ లో జరిగే 'వేల గొంతులు లక్ష డప్పుల' మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఇందులో ఐలపాక స్వామి, పార్నందుల మహేందర్, గజ్జల వెంకటస్వామి, తాళ్ల పెల్లి ఆశీర్వాదం, కనకం రాజ్ కుమార్, దిలీప్ ,రమేష్ గజ్జల రవీందర్ తదితరులు ఉన్నారు.

## మంచి ఆహారపు అలవాట్లతో క్యాన్సర్ జయించవచ్చు

**సీనియర్ సివిల్ జడ్జి సాయి కుమార్**



**దామెర, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** మంచి ఆహారపు అలవాట్లతో క్యాన్సర్ జయించవచ్చని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యం సాయి కుమార్ తెలిపారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని దామెర క్రాస్ రోడ్డు నందు గల ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వరంగల్ న్యాయ మూర్తి సాయి కుమార్ మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధి గ్రస్తులు బాధపడవలసిన అవసరం లేదన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, నిత్యం వాకింగ్ వల్ల క్యాన్సర్ మహమ్మారిని జయించవచ్చు అని తెలిపారు. క్యాన్సర్ చికిత్స కొరకు ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్ మహమ్మారి నుండి కోలుకున్న వారిని ఉదాహరణగా తీసుకొని ధైర్యంగా ఉండాలని తెలిపారు. క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండి, డాక్టర్ల సూచనలు పాటిస్తే క్యాన్సర్ ను ఎదుర్కొనవచ్చాన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, ప్రతిమ హాస్పిటల్ డైరెక్టర్ అవినాష్ తిప్పని, హాస్పిటల్ సిబ్బంది, వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడిగా సిరికొండ బలరాం

**– రెండవసారి ఎన్నికైన బిజెపి జిల్లా అధ్యక్షుడు బలరాం**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఎన్నికల సంఘటన పర్వం 2025లో భాగంగా బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడిగా సిరికొండ బలరాం ను రెండవసారి రాష్ట్ర బిజెపి పార్టీ ప్రకటించింది.సిరికొండ బలరాం గత 35 ఏళ్ళుగా భారతీయ జనతాపార్టీలో క్రియాశీలకంగా,కరుడుగట్టిన కాశాయవాధిగా దేశం కోసం ధర్మం కోసం పార్టీ సిద్దాంతాలను గౌరవిస్తూ పనిచేస్తున్నాడు.విద్యార్థి దశ నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ గా కొనసాగి అనంతరం ఎబివిపిలో, అయోధ్యా కరసేవాతోపాటు పార్టీలో చురుకుగా పని చేస్తూ బిజెపిలో గతంలో ములుగు,భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా,ములుగు నియోజకవర్గ కన్వీనర్ గా పనిచేసిన ఆయనను రాష్ట్ర బిజెపి పార్టీ గుర్తించి గత సంవత్సరం క్రితం ములుగు జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర పార్టీ నియమించంది. భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలో నిర్దేశించిన లక్ష్యానికి మించి 25 వేల సాధారణ సభ్యత్వాలు సేకరించి తెలంగాణలో నెంబర్ వన్ జిల్లాగా ములుగు జిల్లాను ముందు వరుసలో నిలబెట్టారు.ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి మరొకసారి నన్ను ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డికి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు,సంఘటన్ మంత్రి చంద్రశేఖర్ జీకి, తెలంగాణ ఇంచార్జీ సునీల్ బన్సల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ములుగు జిల్లా అధ్యక్షుడిగా నియమించడానికి కృషి చేసిన మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్ రావుకు,జోనల్ ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతికి, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ పెసరు వి జ య్ ం చ్ ం ద్ ర్ రెడ్డి కి , న వా క రిం చి న పెద్దలకు ములుగు జిల్లా నాయకులకు,కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో గోటి అక్షింతల అంకురార్పణ

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 04** గణపురం మండలంలోని ధర్మారావుపేట ఉమామహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోటి తలంబ్రాలకు అంకురార్పణ చేశారు. ఆకుల సుభాష్ ముదిరాజ్ అధ్యక్షతన కొన్ని సంవత్సరాలుగా భద్రాచల శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి గోటి అక్షంతల కార్యక్రమం నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వసంత పంచమి పర్వదిన సందర్భంగా శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గోటి అక్షింతల కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ధర్మ రావు పేట గ్రామస్థులతో పాటు బస్వరాజుపల్లి గ్రామస్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో ఆకుల రవీందర్ దూలం శంకర్ ఆకుల దామోదర్ బెనికి రాజు కేశెట్టి ఆదిరెడ్డి సింగం రాజవిరు గందే శ్రీను పనికెల వసంత ఆకుల స్వర్ణలత దూలం శ్రీలత జీడీ స్వర్ణలత దూలం జలజ పనికెల శివ కృష్ణ పొదిల గణపతి కదారి బాబు రత్నం మొగిలి చెరుకు స్వప్న అంబటి లక్ష్మి కుదారి కవిత పల్నాటి రాజక్క మొగిలిచర్ల విజయ గంపల కల్పన లు పాల్గొన్నారు.






## ఎంజీఎం పాఠశాలలో హస్తకళ నైపుణ్య డే వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 04** గణపురం మండలం చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో మంగళవారం హస్తకళ నైపుణ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ చేతివృత్తులు హస్తకళ నైపుణ్యం విద్యార్థుల్లో పెంపొందించే దిశగా సృజనాత్మక వైఖరిని కలగజేయడానికి ఎం.జి.యం హైస్కూల్ ప్రీ ప్రైమరీ విద్యార్థుల చేత వివిధ కళారూప ఖండాలు తయారు చేయించి ప్రస్తుత సమాజంలో వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పెట్టుబడి సహాయాలు వివిధ అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ చేతివృత్తులు కులవృత్తులు మన దేశంలో అనాది నుండి ఎంతో జీవనోపాధి కల్పిస్తున్నాయని. ఇటీవల కాలంలో చేతివృత్తుల చేతులు విరిగినాయో నా పల్లెల్లోనా అని ఓ సినిగేయ రచయిత మాయమవుతున్న ఇటువంటి కళానైపుణ్యాల గురించి ఆవేదన వ్యక్తం చేయడం వెనుక వాస్తవ పరిస్థితులు ఉన్నాయని అందుకోసం రేపటి సమాజానికి ఇటువంటి కార్యక్రమాలు నాంది పలుకుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ యాకేష్ ప్రీ ప్రైమరీ టీచర్ల తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి.....** శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా తల్లి మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి హాజరై పార్థివ దేవానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించినారు., ఈ సందర్భంగా మృతి కి గల కారణాలను చంద్రశేఖర్ గుప్తను అడిగి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా శ్రీ వీరభద్ర స్వామి దేవస్థాన కార్యనిర్వాహకారి కిషన్ రావు , అర్చకులు సిబ్బంది మృతదేహానికి పూలమాలు వేసి మృతి కి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోముఖ్య అర్చక మొగిలిపాలెం రాంబాబు , అర్చక నందనం సందీప్, అర్చక తాటికొండ రమేష్ ,రికార్డ్ అసిస్టెంట్ మాడిశెట్టి శ్రీధర్, అటెండర్ ఎర్రోజు రాజకుమార్, నైట్ వాచ్మెన్ జంపాల రాజేందర్ ,కొత్తకొండ గ్రామ మాజీ సర్పంచ్ కంకల సమ్మయ్య ,వీరభద్ర స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ ధర్మకర్త కొంగో%శీ%డ సమ్మయ్య ,మంగళవారం సాయంకాలం కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తాతల్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించడం జరిగింది.



## ప్రధాని నరేంద్రుడి చిత్రపటానికి పాలాభిషేకం

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 04,** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నవీన్ రావు మాట్లాడుతూ 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా మధ్యధరతి వారికి అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని తెలిపారు 50 లక్షల మందికి పైగా రైతులకు ఐదు లక్షల రుణమాఫీ పొందే అవకాశం ఈ బడ్జెట్ రూపొందించారన్నారు. అమెరికా చైనా తర్వాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత అవతరించే దిశగా బడ్జెట్ ప్రవేశపెట్టడం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి వారు ధన్యవాదాలు తెలిపారు. పేద మధ్యధరతి ప్రజలకు పక్షపాతి అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. తెలంగాణ సహదేశంలో లక్షలు జీతభత్యాలు తీసుకుని ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం అన్నారు. ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్, ఎలక్ట్రిక్ బైకుల ధరలు భారీగా తగ్గబోతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు పేద మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలను ఆకాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు విపక్షాలు అర్థం లేని ఆరోపణలు చేయడం సరి కాదని ఈ కార్యక్రమంలో బీజేవైఎం కళాశాలల కన్వీనర్ మంద మహేష్ బిజెపి మండల సీనియర్ నాయకులు దుగ్గి శెట్టి పూర్ణచందర్ బిజెపి మహిళ నాయకురాలు బొల్లం అరుణ బూత్ కమిటీ అధ్యక్షులు పెండ్యాల శ్రీకాంత్ తుమ్మల నరేష్ బీజేవైఎం మండల నాయకులు ఆకుల శ్రీనివాస్ దాకురి కృష్ణారెడ్డి ఇంచార్జ్ కాసెట్టి సాయి పటేల్ వేముల రమేష్ కుక్కట్ల నరేందర్ వంశీ సంతోష్ నరేష్ భూక్య హరిలాల్ తూముల శివ తదితరులు పాల్గొన్నారు

## బాల బాలికల హక్కులు కాపాడడం అందరి భాధ్యత

**దామెర, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి):** బాల బాలికల హక్కులు కాపాడడం అందరి భాధ్యత అని దామెర మండల విద్యాశాఖాధికారి లకావత్ రాజేష్ కుమార్ అన్నారు. మంగళవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లింగాధారిత వివక్ష, లింగ సున్నితత్వం పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతు.. బాలబాలికలు వారి లక్ష్యానికి తగిన విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచి ఆలోచనలు, ఆశయాలతో వ్యక్తిగతం గా బలం గా ఎదుగుతారు. భవిష్యత్ లో ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా ఎదుర్కొడం గాని, తప్పని పరిస్థితు లలో తల్లి, తండ్రులకు, పాఠశాలలోని ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. రవీందర్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ సర్వోదయ సంస్థ నుండి మాట్లాడుతూ.. భావి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని పిల్లల అవసరాలు, హక్కులు కల్పించాల్సిన భాధ్యత మన అందరిది అని అన్నారు. హక్కులకు భంగం కలిగినప్పుడు హింసకు దారితీస్తుందని అన్నారు. సర్వోదయ సంస్థ



పాఠశాలలో బాలల పరిరక్షణ కమిటీ లను ఏర్పాటు చేసి బాలల హక్కులకు భంగం వాటిల్లకుండా, వారికి సహయ వ్యవస్థ లపై అవగాహన కల్పించి బాలబాలిక ల సంక్షేమం కోసం కృషి చేస్తామని, వారికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ప్రతి పాఠశాలలో 12 మంది విద్యార్థు లతో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి, వారు స్కూల్ స్థాయి నుండి బాలల హక్కులు, సమస్యలు పై పని చేస్తూ సహాయం అందిస్తారని అన్నారు. ఇందులో ఉపాధ్యాయులు పి ఉమమహేశ్వర్, కె మాధవి, వి సుధాక్షణ దేవి, కె విజయలక్ష్మి, కె రేణుక పాల్గొన్నారు.

# పేద, మధ్య తరగతి ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ కేంద్రం ప్రవేశపెట్టింది

**నిరుపేదలకు వరాలిచ్చే బడ్జెట్**

**నరేంద్ర మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి**

**దామెర, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి):** పేద, మధ్యతరగతి ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ కేంద్రం ప్రవేశపెట్టిందని, నిరుపేదలకు వరాలిచ్చే బడ్జెట్ ను కేంద్రం ప్రవేశ పెట్టిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం దామెర మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి హాజరై బిజెపి నాయకులతో కలిసి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ నభూతో నభవిష్యత్ లా ఉందన్నారు. పేద మధ్య తరగతి వారికోసమే చేసిన బడ్జెట్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. 12లక్షల ఆదాయ పన్ను పరిమితి విధించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతు పక్షపాతి గా నరేంద్ర మోడి వ్యవహరించారని కొనియాడారు. కోటి 74 లక్షల బడ్జెట్ వ్యవసాయ రంగానికి, 6 కొత్త పథకాలు ప్రజల కోసం ప్రారంభించనున్నారని చెప్పారు. పండ్లు, కూరగాయల అభివృద్ధికోసం, వ్యవసాయ రంగ పరిశోధనల కోసం, విద్యా రంగానికి, ఆరోగ్య , యువత ఉపాధికి పెద్ద పీట వేసిన బడ్జెట్ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందన్నారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా చెప్పుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు రతన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పవుదాల మధుకర్, వేల్పుల సుధాకర్, పిట్టల రమేష్, ఏక్కలదేవి రమేష్, కుసుకుంట్ల లక్ష్మణరావు, గండు పరుశురాం, కొట్టే రాజు, దామెర పృథ్వీరాజ్, పురాణం కార్తీక్, బత్తుల సుమంత్, బూత్ అధ్యక్షులు కుసుకుంట్ల క్రాంతి, అన్నబోయిన రోహిత్, చెక్క సతీష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# పేదల పెన్నిధి ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**పాలకుర్తి ఫిబ్రవరి 04 ( ప్రజా జ్యోతి )** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిరుపేదల, మధ్య తరగతి ప్రజల, రైతుల కోసం నిధులు కేటాయించిన సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో పేదల పెన్నిధి ప్రధాని మోడీ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం బడ్జెట్లో నిధులు కేటాయించడం, రైతులకు కోసం కిషన్ క్రెడిట్ కార్డు లిమిట్ 3లక్షల నుంచి 5లక్షల వరకు పెంచడం ,అదేవిధంగా మధ్యతరగతి ఉద్యోగుల ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షల వరకు జీరో టాక్స్ అనేక ప్రజాసంక్షేమానికి నిధులు కేటాయించడం జరిగిందని, ఒక రాష్ట్రానికి ఎక్కువ మరొక రాష్ట్రానికి తక్కువ కాకుండా దేశంలో ఉన్న ప్రజలంతా సమానమే అనే భావనతో నిధులు కేటాయించారని ,10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన నిధులతో పోలిస్తే పదిరెట్లు నిధులు పెరిగాయని ,దీనిని హర్షించాల్సిన ప్రతిపక్ష పార్టీలు మోడీ దిష్టిబొమ్మ తగల పెట్టడం సిగ్గుచేటని, కేవలం రాజకీయ స్వార్థం కోసమే చేస్తున్నారని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి ,జిల్లా నాయకులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు పెనుగొండ సోమేశ్వర్ ,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, రాణా ప్రతాప్ పూజారి, మహేష్ ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు వెంకన్న ,ఘన ఘన రాజు ,గోనె అమరేందర్, లకవత్ రవి, శంకర్ అశోక్ సతీష్, మహేష్,బొనగిరి శ్రీను ,ఈర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ శాశ్వత భవనానికి నిధులు కెటాయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్**

పాలకుర్తి ఫిబ్రవరి 04( ప్రజా జ్యోతి ) ప్రభుత్వానికి ప్రజలకు వారది గా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ పరిష్కార మార్గాలను ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగుతున్న పాలకుర్తి ప్రెస్ క్లబ్ కు శాశ్వత భవన నిర్మాణం కొరకు ఖాళీ స్థలం, భవన నిర్మాణానికి అవసరమైన మేరకు నిధులు మంజూరు చేయాలని సోమవారం అధ్యక్షులు గూడూరు లెనిన్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి ఇచ్చిన వినతి పత్రానికి సానుకూలంగా స్పందించినట్లు మంగళవారం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి, తోడేటి ఆంజ నేయులు, వాసు,కోతి సుధాకర్ పాల్గొన్నారు.



# క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేసిన వడ్లమూడి దుర్గాప్రసాద్ అభిమాన సంఘం

## సీతంపేట ప్రీమియర్ లీగ్

**గార్ల, ఫిబ్రవరి 04( ప్రజా జ్యోతి)**

గార్ల మండలం సీతంపేట లో నిర్వహించిన సీతంపేట ప్రీమియర్ లీగ్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు భూక్యా బాబులాల్,షేక్ యాకూబ్ పాషా క్రికెట్ కిట్ అందజేశారు సీతంపేట ప్రీమియర్ లీగ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి చేతుల మీదుగా భూక్యా బాబులాల్, షైక్ యాకూబ్ పాషా వడ్లమూడి దుర్గాప్రసాద్ అభిమాన సంఘం జెర్సీని క్రీడాకారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుంది ప్రస్తుతం కరోనా తర్వాత అందరూ కూడా ఆరోగ్యం మీద దృష్టి పెడుతున్నారు కచ్చితం గా రోజులో ఒక గంటసేపు అయ్యిన వ్యాయామం కి కేటాయించాలి అని అన్నారు.

ఈ టోర్నమెంట్ నిర్వాహకులకు భాగస్వాములైన ప్రతి ఒక్కరికి తుమ్మూళ్ల సురేష్, భాస్కర్, సీతంపేట గ్రామ పెద్దలు యువత ను ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందించారు.యువత దేశానికి వెన్నుముక, యువత రాజకీయాలు రావాల్సిన అవసరం ఉంది, క్రీడల వల్ల మానసిక ఉల్లాసం ఉంటుంది. మనం చూస్తున్నాం కొంతమంది యువత గంజాయి, మానక ద్రవ్యలకు బానిసలుగా మారుతున్నారు వారి భవిష్యత్తును ఆగం చేసుకుంటున్నారు వాటిని అరికట్టాల్సిన అవసరం మన అందరికి బాధ్యత. గార్ల మండలంలో వడ్లమూడి దుర్గాప్రసాద్ యూత్ ఆధ్వర్యంలో మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు , మరెన్నో మంచి కార్యక్రమాలు చేయాలని నేను కోరుకుంటున్నాను అని అన్నారు.



## ఎన్జీఓ సంస్థ ఆధ్వర్యంలో

# చిల్డ్రన్ లెర్నింగ్ సెంటర్




**– ప్రారంభించిన ఎంఈఓ తేజవత్ వేంకటేశ్వరరావు**

**వాజేడు, ఫిబ్రవరి 04, ప్రజాజ్యోతి:** చైల్డ్ ఫర్ ఇండియా అనే ఎన్జీఓ సంస్థ ఆధ్వర్యంలో చిల్డ్రన్ లెర్నింగ్ సెంటర్ ను వాజేడునాగారం ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ఆట వస్తువులు, విద్యా బోధనకు అవసరమయ్యే అదనపు పాఠ్యపుస్తకాలను చైల్డ్ ఫర్ ఇండియా ప్రతినిధులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు చిల్డ్రన్ లెర్నింగ్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడుతూ ఓలమ్ ఫుడ్ ఇంగ్రిడియన్స్ వారి సహకారంతో పనిచేసే చైల్డ్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సభ్యులకు వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి కోసం రెండు సంవత్సరాలుగా సంస్థ ఉపాధ్యాయులకు సహాయంగా ఒక వాలంటీర్ ను నియమించడం చాలా సంతోషకరమని, ప్రభుత్వ ఉపాధ్యాయులు, సంస్థ వాలంటీర్ సహకారంతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని, మండలంలో ఇలాంటి విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తన వంతు ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని సంస్థ ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ ఎన్.బుచ్చిబాబు, ఉపాధ్యాయులు మనోజ్, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎం హెచ్ఓ

**వాజేడు, ఫిబ్రవరి 04, ప్రజాజ్యోతి:** అందుబాటులో లేని వైద్యులు అంటూ రెండు రోజుల క్రితం ప్రచురితమైన మీడియా కథనాలతో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఏటూరునాగారం ఐటీడీఏ పిఓ ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎం%డ%హెచ్ఓ కోరం క్రాంతి కుమార్ వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. వైద్యశాలలో సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వైద్యాధికారి విధులకు సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, తప్పనిసరిగా వైద్య ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ అందుబాటులో ఉండాలని, రెండు రోజుల క్రితం ప్రచురితమైన మీడియా కథనాలపై జిల్లా అధికారులు తనిఖీ చేపట్టాలని సూచించారని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని వైద్యాధికారికి, వైద్య సిబ్బందికి సూచించారు. వైద్యశాలలో కాన్పు అయిన తల్లి, బిడ్డల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నెలసరి ఆశాడే సమావేశంలో పాల్గొని గ్రామాలలో మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి నెలసరి మందులను ఆశా కార్యకర్తల ద్వారా అందజేయాలని, ఈ నెలలో 19 సంవత్సరాల లోపు పిల్లలకు నుల్లిపురుగుల మందును అందించే కార్యక్రమం ఉంటుంది కాబట్టి ఆ వయస్సు ఉన్న వాళ్ళని గుర్తించి కార్యక్రమం గురించి ముందు రోజున తెలియపరచాలని, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో గ్రామాలలో పనిచేయాలని ఆదేశించారు. వైద్యాధికారి కొమరం మహేందర్, వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, వెంకటేశ్వర్లరావు, ఖలీల్, వెంకటరమణ, మంగ, రఘు, హెల్త్ అసిస్టెంట్లు చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్, శ్రీనివాస రావు, ఏఎన్ఎంలు నాగేంద్ర కుమారి, సత్య నాగవేణి, ఛాయదేవి, లలిత కుమారి, రాజేశ్వరి, కన్యాకుమారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

